సంక్షేమం కావాలంటే జగన్ రావాలి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి పథకాలు కావాలంటే మళ్లీ జగన్ సీఎంను చేసుకోవాలని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన సోమవారం పుత్తూరు మండలం రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సీఎం కాగానే సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకొంటున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. దేశంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో కొత్తగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. ప్రస్తుతం ప్రజల్లో నెలకొన్న సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావల్సిందేనని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, గ్రామ సర్పంచ్ విరిత, వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీయాదవ్, దేవేంద్రరెడ్డి, రాజా పాల్గొన్నారు.



పుత్తూరు: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి



వెదురుకుప్పం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగరాణి

పేదల కోసం జగనన్న రావాలి

నగరి: పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ భార్గవి అన్నారు. మండలంలోని అడవికొత్తూరు గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. పార్టీ జెండాను, సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని అంకెల సాక్ష్యాధారాలతో చూపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రూ.14.42 కోట్ల మేర అడవికొత్తూరు సచివాలయ పరిధిలో ఎంపీడీవో, ఈఆర్‌డీవో అరుణ, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రోశమ్మ, నల్లాండి రెడ్డి, పాండియన్, వేలు, బ్రహ్మ, వాసు, సోము, గురు, అయ్యప్ప, దొరవేలు, శ్రీను, పెద్ద మునస్వామి పాల్గొన్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

నింద్ర: సంక్షేమ సారథి జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ దీప అన్నారు. మండలంలోని ఇరుగువాయి గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో చేపట్టిన వివిధ రకాల పథకాలు అమలు చేసిన బోర్డులు ప్రదర్శించారు. ఎంపీడీవో అరుణ, వైస్ ఎంపీపీ శుభ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సర్పంచ్ రాజేష్, మండల పార్టీ కన్వీనర్ వేణురాజు, నాయకులు లక్ష్మీపతి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

కార్వేటినగరం: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని మండల కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేటలో ఏపీకీ జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అదే విధంగా పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్న ఆదరించాలని, చంద్రబాబు మాయమాటలను నమ్మకండని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రామూర్తి, ప్రభాకర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, చందురాజు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కోటాగారంలో...

గంగాధర నెల్లూరు: మండలంలోని కోటాగారం గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ లత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్ ప్రారంభించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు అవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేసి వందనాలు తెలిపారు. ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు కోదండ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సంతోష్ సచివాలయ కన్వీనర్ మునస్వామి, నాయకులు సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకూ మేలు

శ్రీరంగరాజపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకూ జరిగిన మేలు ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలని మండల కన్వీనర్ మణి అన్నారు. అంబమహారాజపురం సచివాలయంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన డాష్ బోర్డును ప్రారంభించి, నెలవాయి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్‌ఆర్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ మల్లికమ్మ, లక్ష్మి, ఎంపీడీఓ కృష్ణయ్య, తహసీల్దార్ బెన్నూరాజు, నాయకులు జనార్దన్, అమృతరాజు, లోకనాథరాజు, భాస్కర్‌రెడ్డి, జయ, హరిరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

మేలు చేశామని భావిస్తే ఆదరించండి

వెదురుకుప్పం: కులం, మతం, వర్గం, రాజకీయం అనే తేడా లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందించిన జగనన్న మేలు చేశామని మీరు భావిస్తే రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎంపీపీ నాగరాణి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయంలో అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును, వైఎస్‌ఆర్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రజల చేతికి జగనన్న అభివృద్ధి బుక్‌లెట్‌ను అందజేశారు. ఈవోపీఆర్డీ పురుషోత్తం, నాయకులు బట్టే సుబ్రమణ్యం, మండల పార్టీ కన్వీనర్ కామసాని పద్మనాభరెడ్డి, జెగిని మునికృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సుపరిపాలన కోసమే..

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని, సుపరిపాలన కావాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. సోమవారం నరసింహపురం పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. నరసింహపురం గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ ఎస్.విద్యావతి, ప్రజాప్రతినిధులతో కలసి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ప్రదర్శించారు. అనంతరం పార్టీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ పోలయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ మేణు, సర్పంచ్ గాలి మహేష్ బాబు, పుత్తూరు కేశవరెడ్డి, ఎంపీటీసీ గోవిందరాజు, రవిరెడ్డి, మునిరత్నంరాజు, తిరుమల, లక్ష్మీపతి, ధనుంజయ్, పళణి, నరసింహారెడ్డి, చిన్నపయ్యాన్ షణ్ముగరెడ్డి, రాజామణి, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



పాలసముద్రం: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అన్బళగన్











నగరి: బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నింద్ర: అభివృద్ధి పథకాల బుక్‌లెట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ, కార్వేటినగరం: పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, జీడీనెల్లూరు: డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ లత, ఎస్సార్‌పురం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చెరకు ట్రాక్టర్ బోల్తా

కార్వేటినగరం: చెరకు ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుపై బోల్తాపడిన సంఘటన సోమవారం మండల పరిధిలోని పద్మసరస్సు వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీరంగరాజపురం మండలం నెలవాయి వద్ద ఉన్న ఎస్ఎన్‌జే షుగర్ ఫ్యాక్టరీకి రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, సత్యవేడు ప్రాంతాల నుంచి నిత్యం ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటారు. వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటున్న చిత్తూరు–పుత్తూరు జాతీయ రోడ్డుపై ఎస్ఎన్‌జే ఫ్యాక్టరీకి చెరకు లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రాక్టర్ అదుపు తప్పి నడి రోడ్డుపై బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడటంతో అతన్ని స్థానికులు ప్రైవేటు వాహనంతో ద్వారా పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అలాగే ట్రాక్టర్‌లోని చెరకు రోడ్డుపై చెల్లాచెదరు కావడంతో గంటకుపైగా ట్రాఫిక్ స్తంభించి కిలో మీటర్ మేర వాహనాలు ఆగి పోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు.



పద్మసరస్సు వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై బోల్తా పడిన చెరకు ట్రాక్టర్



కార్వేటినగరంలో ఆగిన రాకపోకలు

స్పందన వినతులపై దృష్టి పెట్టండి

శ్రీరంగరాజపురం: స్పందనలో వచ్చిన వినతులపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని మండల తహసీల్దార్ బెన్నూరాజు అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమానికి 11 వినతులు వచ్చాయి. అందులో మ్యుటేషన్ 02, డీకేటీ పట్టా కేటాయించాలని 03, ఇంటి నిర్మాణానికి పొజిషన్‌పట్టా మంజూరు చేయాలని 02, ఇతరుల ఆక్రమణలో భూమిని తొలగించి హద్దులను చూపించాలని 01, ఇంటి స్థలం ఇప్పించాలని 03 వచ్చాయన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్పందనకు వచ్చు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సమస్యలు, ధ్రువపత్రాల మంజూరు జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.

పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, మండల స్థాయి అధికారులు

గంగాధార నెల్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, విద్యార్థులు చిన్న వయస్సు నుంచి ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి ఒక్క గంటపాటు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా గత వారం రోజులుగా మండల గ్రంథాలయ అధికారి గజేంద్ర బాబు పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా, గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇన్బనాథన్, ఎంపీడీవో సుధాకర్, వైస్ ఎంపీపీ హరిబాబు, పాఠకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు





నగరి: విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్ వేణుగోపాల్, పుత్తూరు: విజేతలకు బహుమతులు అందజేస్తున్న పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి

పుత్తూరు: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు, వాటిని వినియోగించుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరి మాట్లాడుతూ విద్యార్థులు, యువత గ్రంథాలయాలకు రావడాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. రోజులో ఓ గంట పాటైనా పుస్తక పఠనం జీవితంలో పెనుమార్పులకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు తిరుమలరాజు, బాల సుబ్రమణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ డి.శంకర్, కౌన్సిలర్ ఏకాంబరం, గ్రంథాలయాధికారి మీనా కుమారి, విద్యార్థులు, పలు పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పిల్లలకు పుస్తక పఠనం చిన్నతనం నుంచే అలవాటు చేయాలని తెలుగు భాషోద్యమ సమితి(తిరుపతి) అధ్యక్షురాలు జి.శ్రీదేవి సూచించారు. స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్వీయు ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ మునిసిద్దారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, కళాశాల గ్రంథాలయాధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు నరసింహులు, వీరయ్య పాల్గొన్నారు.



పుత్తూరు: వడమాలపేటలో బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ పద్మావతి

వడమాలపేటలో..

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే పోటీతత్వం ఉండాలని ఎంఈఓ పద్మావతి సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ తులసీ రామ్, గ్రామ సర్పంచ్ మురెమ్మ, నందయ్య, ఉపాధ్యాయులు భారతి, సుందరభాష్యం, నరేష్‌బాబు, ధనంజయులు, గ్రంథాలయాధికారి ద్రాక్షాయణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మరింత జ్ఞానం

నగరి: పుస్తకపఠనం జ్ఞానాన్ని పెంచుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంచుకోవడానికి పుస్తకపఠనం సరైన మార్గమన్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులతో సమానమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామానుజులు, రేవతి, అరుణకుమారి, నవీన్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు చట్టాలు

నగరి: బాలల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వాటిని విద్యార్థులకు, తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం బాల, బాలికల ఎస్టీ హాస్టల్లో ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. బాలల దినోత్సవం విశిష్ఠతను వారికి వివరించారు. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడం, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకుగాను ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ బాలల దినోత్సవానికి రూపకల్పన చేసిందన్నారు. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకోసం పలు చర్యలు చేపట్టడం ఈ దినోత్సవ లక్ష్యమని చెప్పారు. బాలల హక్కులను పరిరక్షించడంలోనూ, వారి పురోభివృద్ధి, రక్షణ విషయంలోనూ చట్టం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాల కార్మిక చట్టాలు, బాలల హక్కుల చట్టాలను, బాలికల రక్షణకు ఉన్న చట్టాల గురించి తెలియజేశారు. బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే వారు శిక్షార్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మహదేవన్, బాబు, రాము, నాగరాజన్, వెంకటేశన్ తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి

పిల్లలను పనిలో పెడితే శిక్షార్హులు

పుత్తూరు: బడిఈడు పిల్లలను పనిలో పెడితే శిక్షార్హులని పుత్తూరు మండల సేవాధికార సంస్థ అధ్యక్షుడు, సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర స్పష్టం చేశారు. స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో సోమవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మాసోత్సవాల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు పిల్లలను దుకాణాలు, వ్యాపార సంస్థలు, కర్మాగారాల్లో, వ్యవసాయ భూములు తదితర పనుల్లో ఉంచరాదని వివరించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లలందరికీ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలకు మంచి భవిష్యత్ అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ, పుత్తూరు కార్మిక శాఖాధికారి హేమచంద్ర ఆచ్చారి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర



వైభవం.. కల్యాణోత్సవం

నగరి: పట్టణ పరిధి కరకంతేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్కందషష్ఠి వేడుకల్లో భాగంగా వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామికి చందన, పంచామృతాభిషేకాలు చేసి పలు రకాల హారతులు ఇచ్చారు. సాయంత్రం ఆలయ ప్రాకారంలో స్వాములను ఊరేగించారు. కల్యాణోత్సవం చేసి భక్తుల దర్శనార్థం మండపం వద్ద ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఊరేగుతున్న వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి

క్లుప్తంగా

ఎంఆర్‌పీపై నిఘా



మద్యం బాటిళ్లను పరిశీలిస్తున్న డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి

వెదురుకుప్పం: ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఎంఆర్‌పీ రేట్ల ప్రకారం విక్రయించాలని, సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి అన్నారు. చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మద్యం నియంత్రణ కోసం డిజిటల్ సేవలు అందించే దిశగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరంతరం స్టాక్ రిపోర్ట్‌ను సరి చూసుకోవాలన్నారు. మద్యం అధికరేట్లకు విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మద్యం బాటిళ్లను పరిశీలించారు. ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసర్ లోకనాథం ఉన్నారు.

జ్ఞానానికి పదును పెట్టండి



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రధానోపాధ్యాయిని లీలావతి

వెదురుకుప్పం: జ్ఞానానికి పదును పెట్టాండి విజ్ఞానాన్ని పెంపొందించుకోండి అని పచ్చికాపలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని లీలావతి అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా లీలావతి పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న జ్ఞానాన్ని పెంపొందించుటకు గ్రంథాలయం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారి మునిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తిక సోమవారం పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

నగరి: మండలంలోని బుగ్గఅగ్రహారంలో టీటీడీ అనుబంధంగా ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరాలయంలో కార్తీక సోమవారం పూజలను మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం ముఖ మండపం వద్ద అరటి ఆకులు పరచి, దీపాలు వెలిగించి పూజించుకున్నారు. పూజలకు అధిక సంఖ్యలో మహిళలు రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. నారాయణవనానికి చెందిన పూలవ్యాపారి బాలాజి భక్తులకు అన్నదానం చేశారు.

ఘనంగా కార్తిక దీపోత్సవం

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని గంగాధరేశ్వర స్వామి ఆలయానికి కార్తిక సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఉదయం ఆలయ పూజారి బాలాజీ స్వామి ఆధ్వర్యంలో గంగాధరేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అలంకరించారు. సాయంత్రం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక దీపారాధన చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు మంత్రి పర్యటన

నగరి: 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయపురం మండలం కళియంబాకం సచివాలయ పరిధిలో మంత్రి ఆర్కేరోజా పాల్గొనున్నారు. అక్కడే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి పల్లెనిద్ర చేస్తారు.

150 మందికి వైద్యసేవలు



వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు

పుత్తూరు: ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలకుప్పం గ్రామ సర్పంచ్ సరస సూచించారు. పుత్తూరుకు చెందిన అన్నగౌరీ ఆసుపత్రి వారు సోమవారం తిరుమలకుప్పంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. తిరుపతి నుంచి వచ్చిన వైద్య నిపుణులు చికిత్సలు, పరీక్షలతోపాటు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 150 మంది శిబిరంలో వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్.గిరీష్‌కుమార్‌రెడ్డి, ఆర్.భానుప్రకాష్, డి.నాగేశ్వరరావ్, బి.భార్గవి, కె.వి.సుధాకర్‌నాయక్, ఎం.జి.రాజారామ్ యాదవ్, టి.మహేష్‌బాబు, టి.అశ్విత, పి.నరేష్ వైద్య సేవలందించారు.